
చేవెళ్లరూరల్: గొల్లపల్లిలో ఓటేసిన చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి


ఇబ్రహీంపట్నం : పసుమాములలో ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి నర్సయ్యగౌడ్


మొయినాబాద్ : చిలుకూరులో ఓటు హక్కును వినియోగించుకున్న చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎంవీ సౌందరరాజన్, అర్చకులు రంగరాజన్


చేవెళ్లరూరల్: పామెనలో ఓటేసిన బిత్తిరి సత్తి


నందిగామ : మజీద్‌మామిడిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌రెడ్డి


మొయినాబాద్ : ఎన్కేపల్లిలో ఓటేసిన చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, సతీమణి


దోమ : శివారెడ్డిపల్లిలో ఓటు వేసినట్లు చూపిస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

# ఓటెత్తారు..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగిన పోలింగ్‌కు ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఉదయం 11 గంటల వరకు మందకొడిగా సాగారు. మధ్యాహ్నం తర్వాత ఓటర్లు భారీగా పోటెత్తారు. సాయంత్రం 6 గంటల తర్వాత పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్ల ఉన్న వారందరికీ అవకాశం కల్పించారు. విద్యావంతులు అధిక సంఖ్యలో పోలింగ్‌కు దూరంగా ఉండగా.. గ్రామవాసులు భారీగా తరలివచ్చారు. పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది.


మర్పల్లిలో నాయకులతో కలిసి ఓటు వేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్


తాండూరు : ఉన్నత పాఠశాలలో కుటుంబ సమేతంగా ఓటు వేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి




బొంరాస్‌పేట : తుంకిమెట్లలో..


షాద్‌నగర్‌టౌన్ : వీర్లపల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


కొడంగల్ : పర్సాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డీకే అరుణ


ఆమనగల్లు : ఖానాపూర్‌లో ఓటు వేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


ఇబ్రహీంపట్నంరూరల్ : దండుమైలారంలో ఓటు హక్కును వినియోగించుకున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు


ఇబ్రహీంపట్నం రూరల్ : తులేకలాన్‌లో..


మొయినాబాద్ : చిలుకూరులో


యాచారంలో ఓటు వేసిన కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరెడ్డి


తుర్కయాంజాల్ : తన ఓటును తొర్రూరులో వేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## ఓటేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

వికారాబాద్, మే 13 : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోమవారం వికారాబాద్ జిల్లాలో పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఒక రోజు ముందుగానే చేరుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, అదనపు ఎస్పీ రాహుల్‌శర్మ తనిఖీ చేశారు. కలెక్టరేట్‌లోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈవీఎంలు మొరాయించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఓటర్లకు టెంట్లు, తాగునీరు తదితర సదుపాయాలు కల్పించారు. దివ్యాంగులకు వీల్‌చైర్‌ల సహాయంతో ఓటు వేసేందుకు ఎన్నికల అధికారులు వీలు కల్పించారు. వికారాబాద్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి తన కుటుంబ సభ్యులతో, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ కుటుంబ సభ్యులు, ఎస్పీ కోటిరెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పోలింగ్ బూత్‌ల వద్ద ఉన్న నాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.


ఎస్పీ కోటిరెడ్డి


అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ కుటుంబ సభ్యులతో..

## కేంద్రంలో ఇండియా కూటమిదే ప్రభుత్వం

- తెలంగాణలో కాంగ్రెస్‌కు 14 సీట్లు ఖాయం
- బీజేపీతో శాంతి భద్రతలకు భంగం
- పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్‌కు రెఫరెండం
- విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్, మే 13 : కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఓటు వేసిన అనంతరం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేందర్‌మోదీకి 75 సంవత్సరాలు నిండనున్నాయని, ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలని సవాల్ విసిరారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తున్నదని, 400ల సీట్లు రావడం ఏ విధంగా సాధ్యమని ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తే.. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో 400 సీట్లు ఖాయమని బీజేపీ నాయకులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 13 ఏండ్లు సీఎంగా, 10 సంవత్సరాలు పీఎంగా పనిచేసిన మోదీ, మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని ఎద్దేవా చేశారు. దేశంలో మతరపమైన రిజర్వేషన్లు లేవని, సామాజికంగా వెనుబడినవారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నట్లు గుర్తు చేశారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఇండియా కూటమి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇండియా కూటమి పేరుతో మేము ప్రజలను ఓట్లు అడుగుతుంటే, మోదీ పేరుతో బీజేపీ ఒట్లు అడుతుతున్నట్లు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు ఆదానీ, అంబానీ నుంచి డబ్బులు వచ్చాయని చెప్పడంపై సవాల్ విసురుతున్నానని.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి అంబానీ, ఆదానీ ఇండ్లు, ఆఫీసుల్లో సోదాలు నిర్వహించాలని పేర్కొన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రైతుబంధు ఏ విధంగా అమలు చేశామో, వచ్చే పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికలను మా వందరోజుల పాలనకు రెఫరెండంగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బీజేపీతో శాంతి భద్రతలకు భంగం వాటిల్లనుందని, పెట్టుబడులను గుజరాత్‌కు తరలించుకోవాలని బీజేపీ కుట్ర పనుతున్నట్లు ఆరోపించారు. యూపీలో నెలకొన్న పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్, ఎండీ యూసుఫ్, కృష్ణంరాజు పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో వెబ్‌కాస్టింగ్‌ను పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా

## పోలింగ్ ప్రశాంతం

### పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా

వికారాబాద్, మే 13 : వికారాబాద్ నియోజకవర్గంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డితో పాటు సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వెబ్‌కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి పరిశీలించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళిని విడుదల చేశారు. ఉదయం 9 గంటల వరకు 10.37 శాతం, 11 గంటల వరకు 27.03, మధ్యాహ్నం ఒంటి వరకు 45.16, 3 గంటల వరకు 57.63, సాయంత్రం 6 గంటల వరకు 64.44 శాతం పోలయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్రా సాయంత్రం పరిశీలించారు.


పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్రా